సంపుటి: 1 | సంచిక: 186 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in శనివారం, 4 ఫిబ్రవరి 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

# తెలంగాణ అద్భుతాలను ఆవిష్కరిస్తోంది

## సీఎం కేసీఆర్ పాలనలో అద్భుత ప్రగతి



- రైతులకు రూ.65 వేల కోట్ల పెట్టుబడి సాయం
- 73 లక్షల 33 వేల ఎకరాలకు సాగునీటి సౌకర్యం
- విద్యుత్, తాగు, సాగునీటి రంగాల్లో విప్లవం
- దేశానికి ఆదర్శంగా నిరంతర విద్యుత్
- అసెంబ్లీ ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ తమిళి సై ప్రసంగం



హైదరాబాద్,ఫిబ్రవరి 3 యదార్థవాది తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని గవర్నర్ తమిళి సై అన్నారు. దేశ ధాన్యాగారంగా తెలంగాణ ఆవిర్భవిస్తోందని చెప్పారు. సీఎం కేసీఆర్ పరిపాలన దక్షత, ప్రజా ప్రతినిధుల కృషితో రాష్ట్రం ముందుకెళ్తోందన్నారు. తెలంగాణ అపూర్వ విజయాలను సాధించిందన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరాతో తెలంగాణ విరాజిల్లుతోందని, తాగునీటి సమస్యల కోసం తల్లడిల్లిన పరిస్థితుల నుంచి తెలంగాణ బయటపడిరదని తెలిపారు. గ్రామాల్లో ఇంటింటికి ఉచిత తాగునీటి సరఫరా జరుగుతోందని అన్నారు. ఒకప్పుడు పాడుబడిన తెలంగాణ గ్రామాలు ఇప్పుడు కళకళలాడుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. అంబేద్కర్ స్ఫూర్తితో దళితుల స్వాలంబన అభివృద్ధికి కృషి జరిగిందని తమిళి సై సౌందరరాజన్ అన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలోని తెలంగాణ ప్రభుత్వం, గవర్నర్ తమిళి సై మధ్య కొంతకాలంగా మాటల యుద్ధం.. కోర్ట్ జోక్యంతో బడ్జెట్ సమావేశాలకు ఆహ్వానం.. గవర్నర్ ఏం మాట్లాడబోతున్నారనే ఉత్కంఠ పరిణామాల మధ్య తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి కేసీఆర్ నమస్కరించి గవర్నర్ తమిళి సైకి స్వయంగా స్వాగతం పలికారు. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ తమిళి సై తెలుగులో కాళోజీ మాటలను ప్రస్తావిస్తూ ప్రసంగం మొదలు పెట్టారు. తెలంగాణ పెట్టుబడులకు స్వర్గధామం మారిందన్నారు. పచ్చదనంలో ప్రపంచ దేశాల ప్రశంసలు పొందుతోందని, దేశం నివ్వరబోయే అద్భుతాలను తెలంగాణ ఆవిష్కరిస్తోందని తమిళి సై అన్నారు. అభివృద్ధిలో దేశంలోనే అగ్రగామిగా తెలంగాణ ఎదిగిందన్నారు. వ్యవసాయ

మిగతా 2లో..

# ఆయన చిత్రాలు చరిత్రకు సాక్ష్యాలు

## కే విశ్వనాథ్ కీర్తి అజరామరం : సీఎం కేసీఆర్



హైదరాబాద్,ఫిబ్రవరి3 యదార్థవాది ప్రముఖ దర్శకుడు కళా తపస్వి, పద్మశ్రీ కే విశ్వనాథ్ మృతిపై సీఎం కేసీఆర్ తీవ్ర సంతాపం తెలిపారు. అతి సామాన్యమైన కథను ఎంచుకొని తన అద్భుతమైన ప్రతిభతో వెండితెర దృశ్య కావ్యాలుగా మలిచిన అరుదైన దర్శకుడు కే విశ్వనాథ్ అని కొనియాడారు. గతంలో కే విశ్వనాథ్ ఆరోగ్యం బాగాలేనప్పుడు వారి ఇంటికి వెళ్లి పరామర్శించిన సమయంలో సినిమాలు, సంగీతం, సాహిత్యంపై తమ మధ్య జరిగిన చర్చను సీఎం ఈ సందర్భంగా గుర్తుచేసుకొన్నారు. భారతీయ సామాజిక సంస్కృతి సంప్రదాయ విలువలకు తన సినిమాలో పెద్దపీట వేశారని సీఎం పేర్కొన్నారు. సంగీత, సాహిత్యాలను ప్రధాన ఇతివృత్తంగా మానవ సబంధాల నడుమ నిత్యం తలెత్తే వైరుధ్యాలను అత్యంత సృజనాత్మకంగా, సున్నితంగా, దృశ్యమానం చేసిన గొప్ప భారతీయ దర్శకుడు కే విశ్వనాథ్ అని అన్నారు. దాదాసాహెబ్ ఫాల్కే, రఘుపతి వెంకయ్య వంటి అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులు

మిగతా 2లో..



## ధరణిపై నోరు విప్పని ప్రభుత్వం

### ఈటల విమర్శలు

హైదరాబాద్,ఫిబ్రవరి3 యదార్థవాది ప్రభుత్వం చేసిన తప్పులను గవర్నర్‌తో చెప్పించారని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మండిపడ్డారు. వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఎక్కడ ఇస్తున్నారని ప్రశ్నించారు. పంటలు ఎండిపోతున్నాయన్నా పట్టించుకోవడం లేదన్నారు. ఆరు గంటల

మిగతా 2లో..

## దేవుడు కూడా... కేసీఆర్‌కు వ్యతిరేకం

- ఈసారి కేసీఆర్ సీఎంగా గెలవలేరు
- ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ జోస్యం



హైదరాబాద్ ఫిబ్రవరి 3 యదార్థవాది తెలంగాణ నూతన సచివాలయంలో అగ్ని ప్రమాదం సంభవించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నిర్మాణంలో ఉన్న సచివాలయాన్ని చూసేందుకు తాను వెళ్తానంటే వద్దన్నారని

మిగతా 2లో..



## రెండేళ్ల తరవాత.... అసెంబ్లీకి గవర్నర్ రాక

### తమిళసైని స్వయంగా స్వాగతం పలికిన కెసిఆర్

హైదరాబాద్,ఫిబ్రవరి3 యదార్థవాది రెండేళ్ల తర్వాత గవర్నర్ తమిళిసై తెలంగాణ అసెంబ్లీలో అడుగు పెట్టారు. గతేడాది సాంకేతిక కారణాలతో గవర్నర్ ప్రసంగం

మిగతా 2లో..



## ఈటలతో కేటీఆర్ సమావేశం

హైదరాబాద్,ఫిబ్రవరి3 యదార్థవాది తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. గవర్నర్ ప్రసంగానికి ముందు బీజేపీ ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, రాజాసింగ్ తో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. వారి

మిగతా 2లో..



# చదువుకు పేదరికం అడ్డుకాకూడదు

- విదేశీ వర్సిటీల్లో 213 మంది విద్యార్థులకు అడ్మిషన్లు
- జగనన్న విదేశీ విద్యా దీవెన కింద రూ. 19.95 కోట్లు
- మంచి కార్యాక్రమాన్ని చేపట్టామన్న సిఎం జగన్

అమరావతి,ఫిబ్రవరి3 యదార్థవాది అర్హులైన విద్యార్థులందరికీ జగనన్న విదేశీ విద్యా దీవెన కింద నిధులను ప్రభుత్వం అందిస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదలకు ఉచిత విదేశీ విద్యను అందిస్తున్న విషయం తెలిసిందే.అంతర్జాతీయ స్థాయిలో టాప్`200 వర్సిటీల్లో ఉచిత ఉన్నత విద్య అడ్మిషన్లు పొందిన 213 మంది విద్యార్థులకు మొదటి విడతలో సాయంగా రూ. 19.95 కోట్లను బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లోకి డబ్బులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శుక్రవారం జమ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మాట్లాడుతూ జగనన్న విదేశీ విద్యా దీవెన రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యాయం అన్నారు. మరో మంచి కార్యక్రమానికి

మిగతా 2లో..

## అభివృద్ధికి సహకరించని తెలంగాణ ప్రభుత్వం

- హైస్పీడ్ రైల్ వ్యవస్థకు శ్రీకారం
- తెలంగాణకు పెరిగిన కేటాయింపులు
- కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి



2లో..

## కొలీజియం సిఫార్సులకి... త్వరలో క్లియరెన్స్

- సుప్రీంకోర్టుకు మరో ఐదుగురు జడ్జీలు
- సుప్రీంకు తెలిపిన అటార్నీ జనరల్
- ఆమోదం ఆసల్యంపై మండిపడ్డ ధర్మాసనం

2లో..



## పిచ్చోడి చేతిలో రాయిలా జగన్‌కు అధికారం

- అక్రమ కేసులు, వేధింపులు, ఫోన్ ట్యాపింగ్‌లు
- ప్రజల్లోకి సమస్యలు తీసుకుని వెళ్లేలా చూడాలి
- టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జులతో చంద్రబాబు

అమరావతి,ఫిబ్రవరి3 యదార్థవాది వైఎస్ జగన్‌కు అధికారం పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రతి పక్షాలను అణిచివేసేందుకు జీవో నెంబర్ 1 తేవడం.. రాజకీయ పక్షాలపై ఆంక్షలు, కేసులు, ఫోన్

మిగతా 2లో..



